

ప్రధానిగా నరేంద్రమోదీ 11ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా కేపీహెచ్‌బీ ధనలక్ష్మీ గ్రౌండ్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మంగళవారం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఆంధ్రజ్యోతి

సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ నార్నె



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీ శాతవాహన కాలనీలో త్వరలోనే నూతన డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ప్రజలకు హామీనిచ్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు మంగళవారం వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి శాతవాహన కాలనీలో కార్పొరేటర్ పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాలనీలో డ్రైనేజీ పనులకు అనుమతులు తీసుకుని త్వరలోనే పనులు జరిగేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంక, వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సూపర్‌వైజర్ నరేంద్ర, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులను ప్రదర్శిస్తున్న క్యాన్సర్ విజేతలు, వారి సంరక్షకులు, వైద్య నిపుణులు, ఆస్పత్రి సిబ్బంది

క్యాన్సర్‌ను త్వరగా గుర్తిస్తే నయం చేయొచ్చు

హైదరాబాద్ సిటీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌ను త్వరగా నయం చేయడానికి ఆధునిక చికిత్సలు, ప్రక్రియలు, మందులు అందుబాటులో ఉన్నాయని, త్వరగా వ్యాధిని గుర్తిస్తే నయం చేయవచ్చునని మెడికవర్ ఆస్పత్రి అంకాలజిస్టులు పేర్కొన్నారు. మంగళవారం మాదాపూర్‌లోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో 'క్యాన్సర్ సర్వైవర్స్ మంత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. 'సెలబ్రేటింగ్ ది సూపర్ హీరోస్' అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాన్సర్ విజేతలు, వారి సంరక్షకులు, వైద్య నిపుణులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. క్యాన్సర్‌ను జయించిన వారి స్ఫూర్తిని, ధైర్యాన్ని పెంపొందించి, మిగతా వారిలో మనోనిబ్బరాన్ని కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ప్రవీణ్ క్యాన్సర్ చికిత్సలో ఎదురయ్యే సవాళ్లను వివరించారు. చిన్నపిల్లల కోసం సరికొత్త రేడియేషన్ పద్ధతుల పురోగతులను రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ ప్రశాంత్ విశదీకరించారు. రోబోటిక్ సర్జరీల ప్రయోజనాలను సర్జికల్ ఆంకాలజిస్టు, రోబోటిక్ సర్జన్ డాక్టర్ రవి చందర్ వివరించారు. ఈ పద్ధతుల వల్ల మెరుగైన ఫలితాలు, త్వరితగతిన కోలుకునే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత 2025 మితాలీ అగర్వాల్, క్యాన్సర్ సర్వైవర్స్ సుమంతి చూరుకంటి పాల్గొని తమ అనుభవాలను వివరించారు.

అన్ని విధాలా అల్లాపూర్ అభివృద్ధి

- త్వరలోనే పెండింగ్ పనులు పూర్తి
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు
- డివిజన్ అభివృద్ధిపై సమీక్షా సమావేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అల్లాపూర్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పదేళ్ల పాలనలోనే అల్లాపూర్ డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసుకున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్‌లో మంగళవారం ఎమ్మెల్యే పర్యటించారు. తొలుత యూసూఫ్‌నగర్‌లోని హిందూ శ్మశానవాటికను, రాజీవ్‌గాంధీ నగర్‌లో యూజీడీ పనులను పరిశీలించారు. అనంతరం వార్డు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు తమ కాలనీల్లోని సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో అల్లాపూర్‌లో హిందూ, ముస్లిం శ్మశానవాటికలు, ప్రాంతాల వారీగా కమ్యూనిటీ హాళ్లు, పార్కులు, ఇండోర్ స్టేడియంలు నిర్మించుకున్నామని గుర్తు చేశారు. రోడ్లను అభివృద్ధి చేసుకుని ట్రాఫిక్ సమస్యను అధిగమించామన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేసుకున్నామని ఎమ్మెల్యే చెప్పారు. మైసమ్మ చెరువు సుందరీకరణకు రూ.66కోట్ల నిధులు మంజూరు చేయించానని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. డివిజన్‌లో పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. సమావేశంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం, నేతలు గౌసుద్దీన్, ఆయా శాఖల అధికారులు, పార్టీ నేతలు, కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-2 లోని ఆంజనేయస్వామి దేవాలయం 39వ వార్షికోత్సవ వేడుకల్లో మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను నిర్వాహకులు సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.



సిల్వర్‌మెడల్ సాధించిన నియాతి

జాతీయ కరాటే పోటీల్లో నియాతికి సిల్వర్

కూకట్‌పల్లి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో కూకట్‌పల్లిలోని లక్ష్మీనగర్‌కు చెందిన నియాతి సిల్వర్ మెడల్ గెలుచుకుంది. ఈ నెల 12 నుంచి డెహ్రాడూన్‌లో జరుగుతున్న ఈ పోటీలు ఆదివారంతో ముగిశాయి. కరాటే పోటీల్లో వ్యక్తిగత విభాగంలో నియాతి ద్వితీయ స్థానంలో నిలిచి పతకం సాధించింది. రెండో తరగతి చదువుతున్న నియాతి జీటో అకాడమీలో మాస్టర్ కృష్ణ వద్ద ఏడాదిగా కరాటేలో శిక్షణలో తీసుకుంటుంది. ఏడేళ్ల వయసులోనే తమ కూతురు కరాటేలో ప్రతిభ కనబరచడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏహెచ్‌టీయూ కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మానవ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ మేరకు సిటీ కమిషనరేట్ పరిధిలోని పాత సీసీఎస్ (సెంట్రల్ జోన్ ఉమెన్ పీఎస్ ప్రాంగణం)లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ), జువెనైల్ బ్యూరో కార్యాలయాలను మంగళవారం సీపీ ప్రారంభించారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థతో కలిసి బాధితుల కోసం ప్రత్యేక సహాయ విభాగాన్ని కూడా సీపీ ప్రారంభించారు. క్రైమ్స్ అండ్ సిట్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్, ఉమెన్ సేఫ్టీ డీసీపీ లావణ్య, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ సునీత, ప్రజ్వల స్వచ్ఛందసంస్థ ఫౌండర్ సునీతాకృష్ణన్ పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అధికారులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్లలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయిలో అధికారులు సన్నద్ధం కావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజాసమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, నాణ్యతాప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. వర్షాకాలం కావడంతో లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ, మాన్‌సూన్ టీమ్స్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. నాలాల్లో పెరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించి నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఈఈ గోవర్దన్, కిష్టప్ప, డీఈ ఆనంద్, ఏఈలు రాజీవ్, నిఖిల్, శ్రావణి, సాయిప్రసన్న పాల్గొన్నారు.

'హామీలను నెరవేర్చిన తర్వాతే ఆటో పర్మిట్ జీవోను అమలు చేయాలి'

నల్లకుంట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే ఆటో పర్మిట్ జీవోను అమలు చేయాలని తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ జేఏసీ నేతలు సూచించారు. ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ ఆటోలు పాత ఆటో పర్మిట్ల స్థానంలోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ జేఏసీ కన్వీనర్ రవిశంకర్ అల్లూరి మాట్లాడారు. బీఆర్ఎస్, వామపక్ష, ఏఐటీయూసీ అనుబంధ ఆటోడ్రైవర్ల సంఘం నేతలు ప్రభుత్వంతో లోపాయికారి ఒప్పందం చేసుకుని కొత్త ఆటో పర్మిట్లను తీసుకువచ్చి ఆటోడ్రైవర్లను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ జేఏసీ నాయకులు రవికుమార్, కొమరయ్య, రవి, హబీబ్, ఈశ్వర్, సాయిలు, శ్రీధర్‌రెడ్డి, సమ్మయ్య, పెంటయ్యగౌడ్, వజ్రలింగం పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు 'నో' చెబుదాం

- నార్కొటిక్స్ బ్యూరో ఎస్పీ ఆశీష్

హైదరాబాద్ సిటీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) ఆశిష్ చక్రవర్తి సూచించారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో హైదరాబాద్ జోన్ నార్కొటిక్స్ బ్యూరో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆశీష్ చక్రవర్తి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించారు. యూనివర్సిటీలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ డ్రగ్స్‌కి 'నో' చెప్పాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు.

వృద్ధుడి ఆత్మహత్య

కూకట్‌పల్లి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఓ వృద్ధుడు ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోమటిబస్తీలో నివాసం ఉండే సత్యనారాయణ (66)కు భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. కొంతకాలంగా భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు. సత్యనారాయణ కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కొక్కానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాసేపటి తర్వాత సత్యనారాయణ కుమారుడు ఇంటికి వచ్చాడు. తండ్రి ఉరేసుకున్న విషయాన్ని బాలానగర్ పోలీసులకు సమాచారం అందించాడు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

65ఏళ్ల వృద్ధురాలికి అరుదైన చికిత్స

- 'వాచ్‌మన్' పరికరంతో వైద్యం

హైదరాబాద్ సిటీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): రక్తనాళాలు మూసుకుపోయి పక్షవాతం బారినపడిన ఓ వృద్ధురాలికి ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే లక్డీకాపూల్‌లోని గ్లెనీగల్స్ ఆస్పత్రి వైద్య బృందం 'వాచ్‌మన్' పరికరం ద్వారా లెఫ్ట్ ఎట్రియల్ అపెండేజ్ క్లోజర్ వైద్య ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. మంగళవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గ్లెనీగల్స్ ఆస్పత్రి డా.సాయి మాట్లాడారు. నగరానికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలికి కర్ణిక దడ వల్ల గుండె ఎడమ కర్ణిక అపెండేజ్‌లో రక్తం గడ్డకట్టి పక్షవాతంతో ఇబ్బంది పడుతుందని తెలిపారు. స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించే ప్రత్యామ్నాయంగా కార్డియాలజీ బృందం 'వాచ్‌మన్' పరికరం ద్వారా సమస్యను సరిచేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ఒక గంటలోపు పూర్తైందని ఆయన వివరించారు.

సీసీఎస్‌లో ఏహెచ్‌టీయూ కార్యాలయం ప్రారంభం



ఏహెచ్‌టీయూ, జేబీ కార్యాలయాలను ప్రారంభిస్తున్న సీపీ సీవీ ఆనంద్,

హైదరాబాద్ సిటీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మానవ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ మేరకు సిటీ కమిషనరేట్ పరిధిలోని పాత సీసీఎస్ (సెంట్రల్ జోన్ ఉమెన్ పీఎస్ ప్రాంగణం)లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూని ట్ (ఏహెచ్‌టీయూ), జువెనైల్ బ్యూరో కార్యాలయాలను మంగళవారం సీపీ ప్రారంభించారు. వాటితో పాటు.. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థతో కలిసి బాధితుల కోసం ప్రత్యేక సహాయ విభాగాన్ని సీపీ ప్రారంభించారు. సీపీ వెంట క్రైమ్స్ అండ్ సిట్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్, ఉమెన్ సేఫ్టీ డీసీపీ లావణ్య, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ సునీత, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ సునీతాకృష్ణన్ పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను త్వరగా గుర్తిస్తే నయం చేయొచ్చు



ప్లకార్డులను ప్రదర్శిస్తున్న క్యాన్సర్ విజేతలు, వారి సంరక్షకులు, ఆస్పత్రి సిబ్బంది

హైదరాబాద్ సిటీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌ను త్వరగా నయం చేయడానికి ఆధునిక చికిత్సలు, ప్రక్రియలు, మందులు అందుబాటులో ఉన్నాయని, త్వరగా వ్యాధిని గుర్తిస్తే నయం చేయవచ్చునని మెడికవర్ ఆస్పత్రి అంకాలజిస్టులు పేర్కొన్నారు. మంగళవారం మాదాపూర్‌లోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో 'క్యాన్సర్ సర్వైవర్స్ మంత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. 'సెలబ్రేటింగ్ ది సూపర్ హీరోస్' అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాన్సర్ విజేతలు, వారి సంరక్షకులు, వైద్య నిపుణులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. క్యాన్సర్‌ను జయించిన వారి స్ఫూర్తిని, ధైర్యాన్ని పెంపొందించి, మిగతా వారిలో మనోనిబ్బరాన్ని కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ప్రవీణ్ క్యాన్సర్ చికిత్సలో ఎదురయ్యే సవాళ్లను వివరించారు. చిన్నపిల్లల కోసం సరికొత్త రేడియేషన్ పద్ధతుల పురోగతులను రేడియేషన్ అంకాలజిస్టు డాక్టర్ ప్రశాంత్ విశదీకరించారు. రోబోటిక్ సర్జరీల ప్రయోజనాలను సర్జికల్ అంకాలజిస్టు, రోబోటిక్ సర్జన్ డాక్టర్ రవి చందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత 2025 మిథాలీ అగర్వాల్, క్యాన్సర్ సర్వైవర్స్ సుమంతి చూరుకంటి పాల్గొని తమ అనుభవాలను వివరించారు.

ఓయూలో ఆర్.నారాయణమూర్తి

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 17(ఆంధ్రజ్యోతి): పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణ మూర్తి తన సినిమా 'యూనివర్సిటీ' ప్రమోషన్‌లో భాగంగా మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లారు. ఓయూలోని వామపక్ష, దళిత విద్యార్థి సంఘాల నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

టెక్నాలజీ ఆధారిత రియల్ ఎస్టేట్ కేంద్రంగా హైదరాబాద్

హైదరాబాద్ సిటీ, జూన్ 17(ఆంధ్రజ్యోతి): టెక్నాలజీ ఆధారిత రియల్ ఎస్టేట్ కేంద్రంగా హైదరాబాద్ ఎదుగుతోందని ప్రణవ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీతంఓ రాంబాబు బూరుగు అన్నారు. ప్రణవ గ్రూపు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటర్నేషనల్ ప్రాపర్టీ కన్సల్టెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. నగరాభివృద్ధి, సాంకేతిక ఆవిష్కరణలు, గర్వంగా చెప్పుకోదగిన ప్రాజెక్టులు నగర రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నాయన్నారు. కృత్రిమ మేధ ఆధారిత మార్కెటింగ్, స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సస్టెయినబిలిటీ మధ్య సమన్వయం అవసరమన్నారు. వరల్డ్ క్లాస్ ప్రాపర్టీ కన్సల్టెంట్లు సీబీఆర్‌ఈ, జేఎల్‌ఎల్, కుష్మన్ అండ్ వేక్ ఫీల్డ్, నైట్ ఫ్రాంక్, వెస్టియన్, కోలియర్స్ ఇంటర్నేషనల్, సిటాడెల్, సావిల్స్, అనరాక్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, జూన్ 17(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడలో జరుగుతున్న నూతన సీసీ రోడ్డు పనులను మంగళవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, రోడ్డు వేసిన తర్వాత వాటర్ క్యూర్ బాగా చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం కాలనీలో పర్యటించి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రతీ సమస్యను పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. రాజేందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

హఫీజ్‌పేట్‌లో జీహెచ్‌ఎంసీ కమిషనర్ పర్యటన

మియాపూర్, జూన్ 17(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని పైవంతెనను మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ కర్ణన్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పైవంతెనలో నూతనంగా చేపట్టాల్సిన పనులను కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ కమిషనర్‌కు వివరించారు. పైవంతెన పొడవునా విద్యుత్ దీపాలు, సుందరీకరణ కోసం మొక్కలు నాటడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి, ఇంజనీరింగ్ అధికారి శంకర్‌నాయక్, డీఈ శ్రీదేవి, ఏఈ ప్రతాప్ పాల్గొన్నారు.



ఈర్ల చెరువు వద్ద కమిషనర్ కర్ణన్ తదితరులు

చెరువు పరిశీలన..

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఈర్ల చెరువును గ్రేటర్ కమిషనర్ కర్ణన్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. చెరువును సుందరీకరించాలని, మురుగునీరు చేరకుండా చూడాలని జగదీశ్వర్‌గౌడ్ కమిషనర్‌ను కోరారు.

కులగణన చేపట్టకుంటే యుద్ధమే: వీహెచ్

హైదరాబాద్, జూన్ 17(ఆంధ్రజ్యోతి): జనగణనలో కులగణన చేపట్టకుంటే రోడ్లపైకి వచ్చి యుద్ధం చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు హెచ్చరించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడారు. జనగణన అంటున్న కేంద్రం.. అందులో కులగణన ప్రస్తావన ఎందుకు చేయడంలేదని ప్రశ్నించారు. అగ్రకులాలకు చెందిన రాహుల్, రేవంత్‌రెడ్డి బీసీల కోసం ఆలోచన చేస్తుంటే.. బీసీని అని చెప్పుకుంటున్న మోదీ బీసీల గురించి ఆలోచించట్లేదన్నారు.

65ఏళ్ల వృద్ధురాలికి అరుదైన చికిత్స

హైదరాబాద్ సిటీ, జూన్ 17(ఆంధ్రజ్యోతి): రక్తనాళాలు మూసుకుపోయి పక్షవాతం బారినపడిన వృద్ధురాలికి ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే లక్డీకాపూల్‌లోని గ్లెనీగల్స్ ఆస్పత్రి వైద్య బృందం 'వాచ్‌మన్' పరికరం ద్వారా లెఫ్ట్ ఎట్రియల్ అపెండేజ్ క్లోజర్ వైద్య ప్రక్రియను నిర్వహించారు. మంగళవారం ఆస్పత్రి డాక్టర్ ఎం.సాయి మాట్లాడుతూ.. నగరానికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలికి కర్ణిక దడ వల్ల గుండె ఎడమ కర్ణిక అపెండేజ్‌లో రక్తం గడ్డకట్టి పక్షవాతంతో ఇబ్బంది పడుతుందన్నారు. స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించేందుకు 'వాచ్‌మన్' పరికరంతో సమస్యను సరిచేసినట్లు తెలిపారు.

'హామీలను నెరవేర్చిన తర్వాతే ఆటో పర్మిట్ జీవోను అమలు చేయాలి'

నల్లకుంట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే ఆటో పర్మిట్ జీవోను అమలు చేయాలని తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ జేఏసీ నేతలు సూచించారు. ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ ఆటోలు పాత ఆటో పర్మిట్ల స్థానంలోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ జేఏసీ కన్వీనర్ రవిశంకర్ అల్లూరి మాట్లాడారు. బీఆర్‌ఎస్, వామపక్ష, ఏఐటీయూసీ అనుబంధ ఆటోడ్రైవర్ల సంఘం నేతలు ప్రభుత్వంతో లోపాయికారి ఒప్పందం చేసుకుని కొత్త ఆటో పర్మిట్లను తీసుకువచ్చి ఆటోడ్రైవర్లను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ జేఏసీ నాయకులు రవికుమార్, కొమరయ్య, రవి, హబీబ్, ఈశ్వర్, సాయిలు, శ్రీధర్ రెడ్డి, సమ్మయ్య, పెంటయ్య గౌడ్, వజ్రలింగం తదితరులు పాల్గొన్నారు.

హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీలో 'టెక్ కమ్యూనిటీ బియాన్ టెక్కీస్'



కార్యక్రమంలో పాల్గొన్న టెక్ నిపుణులు

హైదరాబాద్ సిటీ, జూన్ 17(ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని నివాస ప్రాంతమైన హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీ బొల్లినేని బియాన్‌లో భారత దేశంలోనే తొలిసారిగా ఐటీ రంగంలో పనిచేసే నిపుణులతో కలిసి బియాన్ టెక్కీస్‌ను ఏర్పాటు చేశారు. టెక్నాలజీ అంశాన్నే ప్రధానంగా ఎంచుకొని వేలాది మంది నివాసం ఉన్న చోట బియాన్ టెక్కీస్‌ను ఏర్పాటు చేయడం అందులోని ఐటీ నిపుణులకు అనుకూలంగా ఉంటుందని బొల్లినేని బియాన్ ప్రాజెక్టు ప్రతినిధి పేర్కొన్నారు. ఇందులో పలు రకాల కార్యకలాపాలు నిర్వహించుకునేలా రూపకల్పన చేశారు. ఏప్రిల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 80 మందికి పైగా ఐటీ నిపుణులు ఇందులో భాగస్వాములయ్యారు. టెక్కీలతో పాటు బ్యాంకింగ్, మ్యానుఫ్యాక్చరింగ్, హెల్త్‌కేర్, స్టార్టప్‌లలో పనిచేసే నిపుణులు సైతం ఇందులో భాగస్వాములైనట్లు వెల్లడించారు. ఈ నెలలో గూగుల్ ఏఐ స్టూడియో, సేల్స్ ఫోర్స్ ఏజెంట్స్‌పై నిపుణులు తమ అనుభవాలను, భవిష్యత్ పరిణామాలను వివరిస్తారని చెప్పారు.

సమస్యల పరిష్కారానికి కృషి



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

హైదర్‌నగర్, జూన్ 17(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహన కాలనీలో నూతన డ్రైనేజీ పైపులైన్ వేయాలని స్థానికులు విజ్ఞప్తి చేయడంతో మంగళవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ పనులకు అనుమతులు తీసుకుని త్వరలోనే పనులు జరిగేలా చూస్తామన్నారు. తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలి

గచ్చిబౌలి, జూన్ 17(ఆంధ్రజ్యోతి): నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ప్రజలను కోరారు. మంగళవారం డివిజన్ పరిధిలోని గోపీనగర్‌లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం మారుదాం.. మన నగరాన్ని మారుద్దాం అనే నినాదంతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గోపీనగర్‌లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి వచ్చే రిక్షా కార్మికులకే చెత్త ఇవ్వాలని, ఎక్కడ పడితే అక్కడ వేయొద్దని కోరారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని.. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధుల బారిన పడకుండా ఉండాలని సూచించారు.

బాలిక అదృశ్యం

మియాపూర్, జూన్ 17(ఆంధ్రజ్యోతి): బాలిక అదృశ్యమైన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. ఎస్ఐ రాజేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. న్యూ హఫీజ్‌పేట్ ప్రేమ్‌నగర్‌లో నివసించే బంధు ప్రకాష్ కుమార్తె 10వ తరగతి చదువుతుంది. ఈ నెల 16న సాయంత్రం ఇంట్లో చెప్పకుండా వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ లభించకపోవడంతో బాలిక తల్లి సావిత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

చందానగర్, జూన్ 17(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో 60-65 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని మహిళ మృతి చెంది ఉన్నట్లు స్థానికులు పోలీసులకు ఫోన్ చేసి చెప్పారు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

హైదర్‌నగర్, జూన్ 17(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడకు చెందిన కట్టా ప్రసాద్‌రావుకు మంజూరైన రూ.40 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరమన్నారు. అర్హులందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఏహెచ్‌టీయూ కార్యాలయం ప్రారంభం


ఏహెచ్‌టీయూ, జేబీ కార్యాలయాలను ప్రారంభిస్తున్న సిటీ సీపీ సీవీ ఆనంద్,

హైదరాబాద్ సిటీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మానవ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ మేరకు సిటీ కమిషనరేట్ పరిధిలోని పాత సీసీఎస్ (సెంట్రల్ జోన్ ఉమెన్ పీఎస్ ప్రాంగణం)లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ), జువెనైల్ బ్యూరో కార్యాలయాలను మంగళవారం సీపీ ప్రారంభించారు. వాటితో పాటు.. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థతో కలిసి బాధితుల కోసం ప్రత్యేక సహాయ విభాగాన్ని సీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట క్రైమ్స్ అండ్ సిట్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్, ఉమెన్ సేఫ్టీ డీసీపీ లావణ్య, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ సునీత, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ సునీతాకృష్ణన్ తదితరులు ఉన్నారు.

క్యాన్సర్‌ను త్వరగా గుర్తిస్తే నయం చేయొచ్చు


ప్లకార్డులను ప్రదర్శిస్తున్న క్యాన్సర్ విజేతలు, వారి సంరక్షకులు, వైద్య నిపుణులు, ఆస్పత్రి సిబ్బంది

హైదరాబాద్ సిటీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌ను త్వరగా నయం చేయడానికి ఆధునిక చికిత్సలు, ప్రక్రియలు, మందులు అందుబాటులో ఉన్నాయని, త్వరగా వ్యాధిని గుర్తిస్తే నయం చేయవచ్చునని మెడికవర్ ఆస్పత్రి అంకాలజిస్టులు పేర్కొన్నారు. మంగళవారం మాదాపూర్‌లోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో 'క్యాన్సర్ సర్వైవర్స్ మంత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. 'సెలబ్రేటింగ్ ది సూపర్ హీరోస్' అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాన్సర్ విజేతలు, వారి సంరక్షకులు, వైద్య నిపుణులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. క్యాన్సర్‌ను జయించిన వారి స్ఫూర్తిని, ధైర్యాన్ని పెంపొందించి, మిగతా వారిలో మనోనిబ్బరాన్ని కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ప్రవీణ్ క్యాన్సర్ చికిత్సలో ఎదురయ్యే సవాళ్లను వివరించారు. చిన్నపిల్లల కోసం సరికొత్త రేడియేషన్ పద్ధతుల పురోగతులను రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ ప్రశాంత్ విశదీకరించారు. రోబోటిక్ సర్జరీల ప్రయోజనాలను సర్జికల్ ఆంకాలజిస్టు, రోబోటిక్ సర్జన్ డాక్టర్ రవిచందర్ వివరించారు. ఈ పద్ధతుల వల్ల మెరుగైన ఫలితాలు, త్వరితగతిన కోలుకునే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత 2025 మిథాలీ అగర్వాల్, క్యాన్సర్ సర్వైవర్స్ సుమంతి చూరుకంటి పాల్గొని తమ అనుభవాలను వివరించారు.

కులగణన చేపట్టకుంటే యుద్ధమే : వీహెచ్

హైదరాబాద్, జూన్ 17(ఆంధ్రజ్యోతి): జనగణనలో భాగంగా కులగణననూ కేంద్ర ప్రభుత్వం చేపట్టకుంటే రోడ్లపైకి వచ్చి యుద్ధం చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హన్మంతరావు హెచ్చరించారు. గాంధీభవన్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.జనగణన అంటున్న కేంద్రం..అందులో కులగణన ప్రస్తావన ఎందుకు చేయడంలేదని ప్రశ్నించారు. అగ్రకులాలకు చెందిన రాహుల్, రేవంత్‌రెడ్డిలు బీసీల కోసం ఆలోచన చేస్తుంటే..బీసీని అని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ మాత్రం బీసీల గురించి ఆలోచించట్లేదన్నారు. జనగణన వల్ల బీజేపీకి లాభం తప్ప..బీసీలకు లేదన్నారు.

ఇప్పచెట్ల పెంపకంపై దృష్టి పెట్టాలి

- ఐఎఫ్‌బీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి


ఇప్పచెట్లతో జరిగే మేలును వివరిస్తున్న బీట్ ఆఫీసర్

పేట్‌బషీరాబాద్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఇప్పచెట్ల పెంపకంతో ఆదాయం పెరుగుతుందని ఐఎఫ్‌బీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి అటవీ వైవిధ్య సంస్థ (ఐఎఫ్‌బీ) ఆధ్వర్యంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు ఇప్పచెట్ల జన్యుపరమైన మెరుగుదల, వాటి ఉత్పత్తులను పెంపొందించే అంశంపై మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇప్పచెట్లను అంటుకంటే విధానాన్ని ప్రయోగాత్మకంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌బీ డైరెక్టర్ మాట్లాడుతూ, ఇప్పచెట్ల ప్రాముఖ్యత, ఉత్పత్తులు, ఆవశ్యకతను బీట్ అధికారులకు క్లుప్తంగా వివరించారు. శాస్త్రవేత్తలు ఇప్పచెట్ల ఉపయోగాలు, ఔషధ విలువలు, జీవనోపాధి, జన్యుపరమైన మెరుగుదల తదితర అశాలపై అవగాహన కల్పించి అటవీ ప్రాంతాల్లో ఈ మొక్కలను పెంచాలని కోరారు. గతంలో ఎక్కడ చూసినా అడవుల్లో ఇప్ప చెట్లు విపరీతంగా ఉండేవని, రానురాను అవి అంతరించి పోయాయని అన్నారు. వాటి ద్వారా చాలా మంది జీవనోపాధి పొందేవారని, మళ్లీ వాటిని పెంచేందుకు అటవీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో 60 మంది అటవీ బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

జీడిమెట్ల, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): 'అమ్మ మాట అంగన్‌వాడీ-బడిబాట' కార్యక్రమంలో భాగంగా సూరారం కాలనీలో సీడీపీఓ అధికారిని రేణుక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరుతూ ఆయాలు, టీచర్లు నినాదాలు చేశారు. ఇంటింటికీ వెళ్లి చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని, అక్కడ విటమిన్లతో కూడిన పోషకాహారం ఇస్తారని, పిల్లల్ని తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి

షాపూర్‌నగర్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): భవన కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. ఇందిరానగర్‌కు చెందిన శివ శామీర్‌పేటలోని మూడుచింతలపల్లి గ్రామంలోని వెంకటసాయి ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో భవన నిర్మాణ కార్మికుడిగా కొన్ని రోజుల నుంచి పని చేస్తున్నాడు. ఇటీవల విధుల్లో ఉండగా శివ ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు కార్మిక నాయకుడు రవిని కలిసి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీంతో ఆయన పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి బాధిత కుటుంబానికి నష్టపరిహారం కింద రూ. 8 లక్షల చెక్కును ఇప్పించారు. కార్యక్రమంలో ఇంద్రసింగ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు గిరి, చక్రి, అనిల్, సుదర్శన్, జగన్ పాల్గొన్నారు.


కొలన్ హన్మంత్‌రెడ్డిని సన్మానించిన కాలనీవాసులు

'సాయి అనురాగ్'లో అభివృద్ధి పనులు ప్రారంభం

నిజాంపేట్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ 18వ డివిజన్ సాయిఅనురాగ్ కాలనీలో రూ.35 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి మంగళవారం మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. సాయిఅనురాగ్ కాలనీ రోడ్డు నం. 7-ఎ, 7-8 ప్రాంతాల్లో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందని, ఈ సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు హన్మంత్‌రెడ్డిని కలిసి గతంలో విన్నవించారు. దీంతో ఆయన మున్సిపల్ అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హన్మంత్‌రెడ్డిని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎంసీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, సెక్రటరీ జీవన్‌రెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి సెక్రటరీ కొలన్ బాల్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, కాలనీ అధ్యక్షుడు షబ్బీర్, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీధర్‌గౌడ్, జితేందర్ రెడ్డి, రాజ్‌కుమార్, హన్మంత్, నవీన్‌కుమార్ కాలనీ వాసులు ఉన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు


వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

నిజాంపేట్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామివారి కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లిలోని హిల్‌కౌంటీలోని వేంకటేశ్వర స్వామి ఆలయ అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, కోశాధికారి శ్రీదేవి, సభ్యులు భూపాల్‌రెడ్డి, అజయ్, పరిమళ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, బీఆర్‌ఎస్ నేత రంగరాయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

పేట్‌బషీరాబాద్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్‌క్లేవ్‌లో ఎమ్మెల్యేను కలిసి తమ కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. త్వరలోనే అధికారులతో సమావేశం నిర్వహించి కాలనీల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

అందరి సహకారంతోనే నిజాంపేట్ అభివృద్ధి

- కమిషనర్ సాబేరు అలీ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిషనర్ తదితరులు

నిజాంపేట్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి అందరూ సహకరించాలని కమిషనర్ సాబేరు అలీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ పరిధిలో ఈనెల 2వ తేదీ నుంచి నిర్వహిస్తున్న 'ఒక మార్పు- అభివృద్ధికి మలుపు' కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో పచ్చదనం పెంపు, ఇంటి వద్దనే కంపోస్ట్ ఎరువుల తయారీ, విద్యార్థులతో తడి, పొడి చెత్తను వేరు చేయడం, వీధి కుక్కల నియంత్రణ వంటి అంశాలపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణపై పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఓయూలో ఆర్.నారాయణ మూర్తి


ఆర్.నారాయణ మూర్తితో విద్యార్థి సంఘాల నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 17(ఆంధ్రజ్యోతి): పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణ మూర్తి తన సినిమా 'యూనివర్సిటీ' ప్రమోషన్‌లో భాగంగా మంగళవారం ఉస్మానియా వర్సిటీకి వెళ్లారు. ఓయూలోని వామపక్ష, దళిత విద్యార్థి సంఘాల నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

65ఏళ్ల వృద్ధురాలికి అరుదైన చికిత్స

- 'వాచ్‌మన్' పరికరంతో వైద్యం

హైదరాబాద్ సిటీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): రక్తనాళాలు మూసుకుపోయి పక్షవాతం బారినపడిన ఓ వృద్ధురాలికి ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే లక్డీకాపూల్‌లోని గ్లెనీగల్స్ ఆస్పత్రి వైద్య బృందం 'వాచ్‌మన్' పరికరం ద్వారా లెఫ్ట్ ఎట్రియల్ అపెండేజ్ క్లోజర్ వైద్య ప్రక్రియను విజయవంతంగా నిర్వహించింది. మంగళవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గ్లెనీగల్స్ ఆస్పత్రి డాక్టర్ ఎం.సాయి మాట్లాడారు. నగరానికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలికి కర్ణిక దడ వల్ల గుండె ఎడమ కర్ణిక అపెండేజ్‌లో రక్తం గడ్డకట్టి పక్షవాతంతో ఇబ్బంది పడుతుందని తెలిపారు. స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించే ప్రత్యామ్నాయంగా కార్డియాలజీ బృందం 'వాచ్‌మన్' పరికరం ద్వారా సమస్యను సరిచేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ఒక గంటలోపు పూర్తైందని, రోగి పూర్తిగా కోలుకోవడానికి కొంత సమయం పట్టిందన్నారు.

'హామీలను నెరవేర్చిన తర్వాతే ఆటో పర్మిట్ జీఓను అమలు చేయాలి'

నల్లకుంట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే ఆటో పర్మిట్ జీఓను అమలు చేయాలని తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ జేఏసీ నేతలు సూచించారు. ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ ఆటోలు పాత ఆటో పర్మిట్ల స్థానంలోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ జేఏసీ కన్వీనర్ రవిశంకర్ అల్లూరి మాట్లాడారు. బీఆర్‌ఎస్, వామపక్ష, ఏఐటీయూసీ అనుబంధ ఆటోడ్రైవర్ల సంఘం నేతలు ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుని కొత్త ఆటో పర్మిట్లను తీసుకువచ్చి ఆటోడ్రైవర్లను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ జేఏసీ నాయకులు రవికుమార్, కొమరయ్య, రవి, హబీబ్, ఈశ్వర్, సాయిలు, శ్రీధర్‌రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.